ఓటు వేసిన వైఎస్ మనోహర్‌రెడ్డి, ఈసీ దినేష్‌రెడ్డి, తదితరులు



పులివెందులలో బారులు తీరిన మహిళా ఓటర్లు



వేంపల్లె: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు



• ఓటు వేసిన వైఎస్ కుటుంబం



వైఎస్ హర్షారెడ్డి




వైఎస్ అనిల్‌రెడ్డి



వైఎస్ రవీంద్రనాథరెడ్డి, వైఎస్ సుధీకర్‌రెడ్డి



దివంగత జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ



వైఎస్ మధురెడ్డి



వైఎస్ అభిషేక్ రెడ్డి



ఈసీ సుగుణమ్మ, వైఎస్ భాస్కర్‌రెడ్డి సతీమణి లక్ష్మమ్మ



వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డి



వైఎస్ సునీల్‌రెడ్డి

నగరిగుట్ట మంగళకాలనీ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు (ఇన్‌సెట్) వికలాంగునికి ఓటు వినియోగించుకునేందుకు సహకరిస్తున్న కానిస్టేబుల్





ఓటోత్సాహం

సాక్షి నెట్‌వర్క్ : పోలింగ్ పండుగ ముగిసింది. చెదురుముదురు ఘటనలు మినహా పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఉదయం నుంచి పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కావడంతో అంతకుముందు నుంచే పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు ఓట్లు వేసేందుకు ఆసక్తి చూపారు. ఎక్కువశాతం మహిళా ఓటర్లు పాల్గొనడం విశేషం. మండుటెండలు సైతం లెక్కచేయకుండా ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. వృద్ధులు, వికలాంగులు, చంటిబిడ్డల తల్లులు ఓట్లు వేసేందుకు ఆసక్తి కనపరిచారు. వృద్ధులు, నడవలేనివారిని ఏజెంట్లు ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి ఓట్లు వేయించారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డీఎస్పీ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. పులివెందుల పట్టణంలో పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తనయుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్‌సప్లై రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డి, వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి (రాము), వైఎస్సార్‌సీపీ నాయకులు పరిశీలించారు. వేముల మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సరళిని నియోజకవర్గ జనరల్ ఏజెంట్ ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డితో కలిసి పరిశీలించారు.పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో పోలింగ్ సరళిని పులివెందుల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చవ్వా దుష్యంత్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, అజ్జుగుట్ట భాస్కర్‌రెడ్డి, రామమల్లేశ్వర్‌రెడ్డి, డిష్ వెంకటరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ రామమల్లేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. సింహాద్రిపురం మండల కేంద్రంలో పోలింగ్ సరళిని మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి పర్యవేక్షించారు. చక్రాయపేట మండలంలో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి మండలంలో ఎన్నికల సరళిని పరిశీలించారు. తొండూరు మండలంలో ఎకల ఏర్పాట్లను మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి, తొండూరు మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, జేఏసీ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి పరిశీలించారు. వేముల మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 28 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. లింగాల మండలంలో అడిషనల్ ఎస్పీ కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.వేంపల్లె మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిపై ఆరా తీశారు.పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్, వేంపల్లె సీఐ చాంద్‌బాషాల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్ కుటుంబ సభ్యులు

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 138 పోలింగ్ బూత్‌లో వైఎస్ కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డి, కుమార్తెలు హర్ష, వర్షలు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ సమతారెడ్డి, దివంగత జార్జిరెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ, వైఎస్సార్ సోదరులు రవీంద్రనాథరెడ్డి, సుధీకర్‌రెడ్డి, వైఎస్ జార్జిరెడ్డి కుమారులు అనిల్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మమ్మ, డా.ఇసి.సుగుణమ్మ, డా.ఇసి. దినేష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధురెడ్డి, వైఎస్ జోసఫ్‌రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డిలు ఓటు వేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు

పులివెందుల రూరల్ : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పులివెందుల మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు గట్టి బందోబస్తు నిర్వహించారు. నల్లపురెడ్డిపల్లె, కొత్తపల్లె, ఎర్రబల్లి, నల్లగొండువారిపల్లె, కనంపల్లె, తుమ్మలపల్లె, ఎర్రిపల్లి, ఉలిమెల్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉండడంతో ఓటర్లు గుంపులుగా లేకుండా చేశారు. పోలీసులతో పాటు పారా మిలటరీ బలగాలను ఏర్పాటు చేశారు. దీంతో ఓటర్లు కూడా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు.



ఓటు వేసిన వైఎస్ భాస్కర్‌రెడ్డి



ఓటు వేసి బయటికి వస్తున్న పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి



ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన వృద్ధురాలు



ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాలు



పులివెందుల: ఓటేసేందుకు వచ్చిన వృద్ధ మహిళ



వేంపల్లె : ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధ మహిళ



చక్రాయపేట : 273 పోలింగ్ కేంద్రం వద్ద వృద్ధురాలిని మోసుకెళ్తున్న దృశ్యం



వేంపల్లె: ఓటు వేసేందుకు వచ్చిన దివ్యాంగురాలు



వైఎస్సార్‌సీపీ శ్రేణులతో మాట్లాడుతున్న చవ్వా దుష్యంత్‌రెడ్డి



గొందిపల్లె పోలింగ్ కేంద్రంలో ఏజెంట్లతో మాట్లాడుతున్న ఇసి దినేష్‌రెడ్డి



పులివెందుల చంటి బిడ్డతో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు



వేంపల్లె ప్రాథమిక పాఠశాలలో..



చక్రాయపేట: బారులు తీరిన ఓటర్లు



సింహాద్రిపురం మండల కేంద్రంలో ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గల్లూరి వీర శివారెడ్డి



కొత్తపల్లె గ్రామంలో బారులు తీరిన ఓటర్లు



వేముల పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో బారులు తీరిన ఓటర్లు



మల్లేల పోలింగ్ కేంద్రం వద్ద రాత్రి 7గంటలు అవుతున్నా బారులు తీరిన ఓటర్లు



సింహాద్రిపురం: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి



లింగాల: పోలింగ్ బూత్‌ను పరిశీలించి వస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి



పులివెందుల: ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధులు



పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు